పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల | నెల్లూరు

## సచివాలయాల భవితవ్యం...

# ప్రశ్నార్థకం...!

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం, నెల్లూరు, బాపట్ల జూలై 14**

అధికార, ప్రతిపక్ష నాయకులకు ఎటువంటి సంబంధం లేకుండా ప్రజలకు నేరుగా సేవలందించేదే సచివాలయ వ్యవస్థ. ఇది కొనసాగనుందా.. లేదా అన్నదే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. నాడు ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన మండల వ్యవస్థ తిరుగులేకుండా కొనసాగడం యధార్థం. కానీ జగన్ ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ కొనసాగింపు పైనే మీమాంస. ప్రజలు సైతం దీనిపై చర్చించుకుంటున్నారు. అధికార కూటమి నాయకులు తర్జన భర్జన పడుతున్నారు. కొనసాగించకపోతే వచ్చే అనర్ధాలను అంచనా వేసుకుంటున్నారు. అయితే సచివాలయాల్లో ప్రస్తుతం 48 రకాల సేవలను ప్రజలు నేరుగా వినియోగించుకుంటున్నారు. వీటిద్వారా 512 రకాల సేవలు అందించాలనేది నాటి ప్రభుత్వ లక్ష్యం. దీనిపై పలువురు పలు రకాలుగా భాష్యం చెబుతున్నారు. అయితే ప్రజలు మాత్రం వీటన్నింటిని గమనిస్తున్నారు. ఈ క్రమంలో ఆచితూచి అడుగు వేయాలని అధికార కూటమి ఆలోచనలో పడింది. మరి ముమ్ముందు ఎటువంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో.. అప్పటి వరకు అందరూ వేచి ఉండాల్సిందే.. గత వైసీపీ ప్రభుత్వం లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక సచివాలయ వ్యవస్థ ప్రభుత్వం మారిన నేపథ్యంలో సచివాలయ వ్యవస్థ భవితవ్యం ప్రశ్నార్ధకంగా మారింది. ఈ వ్యవస్థ ఉంటుందా.. ఉండదా.. అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. 1983లో నందమూరి తారక రామారావు సమితి వ్యవస్థ స్థానంలో మండల వ్యవస్థను తీసుకువచ్చారు. ఆ తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారు. గత ఐదేళ్లుగా ఈ వ్యవస్థ ద్వారా అనుకున్న స్థాయిలో సంతృప్తికరమైన సేవలు అందలేదనే చెప్పకతప్పదు. ఎందుకంటే ఒకవైపు గ్రామస్థాయిలో పంచాయతీ వ్యవస్థ ఉండగానే, దానికి సమాంతరంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో అయోమయ పరిస్థితి నెలకొంది. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సుమారు పదిమంది ఉద్యోగులను నియమించినప్పటికీ వారికి చేతినిండా పని లేని పరిస్థితి. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ఉంచాలా.. తీసేయాలా.. అనే దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. మళ్లీ తిరిగి గ్రామ పంచాయతీలకు పూర్వ వైభవం రావాలన్నా, గ్రామాల్లోని నాయకులకు గుర్తింపు, గౌరవం ఉండాలన్నా.. పంచాయతీలకు జవసత్వాలు కల్పించాలనే భావన వ్యక్తమవుతోంది. అయితే సచివాలయాల్లో పని చేస్తున్నవారు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులు కాబట్టి వారి సేవలను ఆయా శాఖల్లో వినియోగించుకునే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే కుదించే ఆలోచన కూడా చేస్తున్నట్లు చెబుతున్నారు.వారు, గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టినప్పుడు వీటి ద్వారా 512 రకాల సేవలు అందించేందుకు ప్రభుత్వం సంకల్పించింది. అయితే ప్రస్తుతం 48 రకాల సేవలను మాత్రమే ప్రజలు ఎక్కువగా వినియోగించుకుంటున్నారు. పట్టణ ప్రాంతాల్లో వార్డు సచివాలయాలు, పల్లె ప్రాంతాల్లో గ్రామ సచివాలయాలను గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఐదేళ్లు గడిచినా ఇప్పటికీ ప్రకాశం, నెల్లూరు, బాపట్ల జిల్లాలలో సచివాలయాల భవనాలు నిర్మాణాలు నూరు శాతం పూర్తి కాలేదు. కొన్నిచోట్ల పూర్తి చేసి ప్రారంభించినప్పటికీ ఇంకా వినియోగంలోకి రాలేదు. పనులు పూర్తి కాకపోవడం, ఇంకా కొన్ని పనులు పెండింగ్ లో ఉండటం తదితర కారణాలతో వివిధ స్థాయిల్లో సచివాలయ భవనాలు ఉన్నాయి. దీంతో పలు గ్రామాల్లో పాత పంచాయతీ భవనాలలోనే సచివాలయ కార్యకలాపాలు జరుగుతున్నాయి. చాలీచాలని గదులు, అరకొర వసతులతో ఉద్యోగులు సతమతమవుతున్నారు. 2,500 నుంచి 3,000వరకు జనాభా కు ఒక్కో సచివాలయం ఏర్పడింది. పట్టణ ప్రాంతాలలో అయితే వార్డు సచివాలయాలను మున్సిపాలిటీ లు ఖాళీగా ఉన్న షాపింగ్ కాంప్లెక్సు భవనాలు, ప్రైవేటు బిల్డింగులలో ఏర్పాటు చేశాయి. గ్రామాల్లో మాత్రం ప్రభుత్వం రెండు అంతస్తులతో కూడిన సచివాలయ భవనాలను ప్రత్యేకించి నిర్మించింది. నెల్లూరు జిల్లాలో మొత్తం 927 సచివాలయాలు ఉన్నాయి. వీటిలో పట్టణ పరిధిలో 262 సచివాలయాలు, గ్రామీణ ప్రాంతాలలో 665 సచివాలయాలు ఉన్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మొత్తం 1058 సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 174 అర్బన్ పరిధిలో ఉంటే 884 సచివాలయాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. ముఖ్యంగా పట్టణ పరిధిలో కందుకూరు 17, చీరాల 25, ఒంగోలు 71, అద్దంకి 10, గిద్దలూరు 10, చీమకుర్తి 8, కనిగిరి 12 పట్టణ వార్డు సచివాలయాలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో దాదాపుగా సొంతభవనాలు నిర్మిస్తే వార్డు సచివాలయాలను మాత్రం చాలావరకు అద్దె భవనాలలో వీటిని నిర్వహిస్తున్నారు. మొత్తం మీద సచివాలయ వ్యవస్థ ఎంతవరకు మనుగడ సాగిస్తుం దనేది ప్రశ్నా ర్ధకంగా మారింది.




ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన మండల వ్యవస్థకు తిరుగులేదు
మరి జగన్ తెచ్చిన సచివాలయ వ్యవస్థ కొనసాగేనా..?
ప్రస్తుతం అందుబాటులో 48 రకాల సేవలు
సచివాలయాలతో 512 రకాల సేవలందించాలన్నదే నాటి ప్రభుత్వ లక్ష్యం
ఈ వ్యవస్థ కొనసాగించకుంటే ఆ ఉద్యోగుల సంగతేంటి..?
తర్జన భర్జన పడుతున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు
ఏం జరగనుందో వేచిచూస్తున్న ప్రజలు

## చేనేత సహకార సంఘాలకు

# పాలకవర్గ ఎన్నికలు నిర్వహించాలి



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 14**

చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని ఏఐటియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం నెల్లూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సమావేశంలో చేనేత కార్మికులు, పరిశ్రమ ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. దశాబ్ద కాలంకుపైగా చేనేత సహకార సంఘాలకు పాలకవర్గ ఎన్నికలు జరగకపోవడంతో ఆయా సంఘాల అభివృద్ధి కుంటుపడుతునందున రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం తక్షణమే సహకార సంఘాలకు పాలకవర్గ ఎన్నికలను నిర్వహించాలని ఆయన కోరారు. జౌళి శాఖ నుండి చేనేతను

తరువాయి 4లో..

## నిజాంపట్నంలో పర్యాటక రంగం, ఆక్వా రంగం

# అభివృద్ధికి చర్యలు

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 14 :**

సూర్యలంక ఆదర్శనగర్ బ్రిడ్జి వద్ద నుంచి నిజాంపట్నం హార్బర్ వరకు బకింగ్ హామ్ కెనాల్ లో 14 కిలోమీటర్ల మేర మోటరైజ్డ్ బోట్ లో జిల్లా కలెక్టర్ ఆదివారం విస్తృతంగా పర్యటించారు. మత్స్యకారుల వేట ప్రక్రియ, స్థితిగతులు, నిజాంపట్నం హార్బర్ నిర్మాణ పనులు, ఆక్వా పార్కు ప్రతిపాదిత అభివృద్ధి ప్రాంతాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. హార్బర్ లో బోట్లు నిలుపుదల చేసే జెట్టి, మత్స్య సంపద గ్రేడింగ్ చేసే ప్రాంతాలను ఆయన పరిశీలించారు మత్స్య శాఖ అధికారులు, మత్స్యకారులతో ఆయన మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సముద్రంలోని వనరులు అందుబాటులోకి తెచ్చి మత్స్య సంపదను అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. పర్యాటక రంగం అభివృద్ధికి చాలా అనువైన ప్రాంతం అని ఆయన చెప్పారు. పర్యాటక రంగ అభివృద్ధికి అన్ని వనరులు అందుబాటులో ఉండగా మడ అడవుల పరిశీలన కొరకు వచ్చామన్నారు. 192 ఎకరాలలో ఆక్వా పార్కు అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పార్కు అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతం ఎంతో ప్రాచుర్యం పొందుతుందని వివరించారు. 100 ఎకరాల భూమి పార్కు కొరకు కేటాయించేలా ప్రభుత్వం నుంచి అధికారిక అనుమతి రావాల్సి ఉందన్నారు. ఈ అంశంపై రెవెన్యూ మంత్రితో మాట్లాడామని, ఆయన సానుకూలంగా స్పందించి తక్షణమే అంగీకారం తెలిపారన్నారు. అనుమతి రాగానే అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్దేశాలను అనుసరించి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. నిజాంపట్నం హార్బర్ లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, 2.5 హెక్టార్ల అటవీ భూమిని భూ సేకరణ చేయాల్సి ఉందన్నారు. అలాగే గుంటూరు జిల్లా దుర్గికి

తరువాయి 4లో..

# విద్యార్థులు ఇష్టమైన లక్ష్యాన్ని ఎంచుకోవాలి

*బంగారు భవిష్యత్తు వైపు బాటలు వేసుకోవాలి: ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్..*
*చదువుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన 127 మంది*
*విద్యార్థులకు ప్రోత్సాహకాలు, ప్రశంసా పత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీ..*





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,14.**

పోలీస్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా విద్యార్థులకు ప్రోత్సాహకాలు మరియు ప్రశంసా పత్రాలను ఆదివారం జిల్లా ఎస్పీ ఒంగోలులోని పోలీస్ కళ్యాణ మండపంలో అందచేశారు.ప్రకాశం జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న అన్ని విభాగాల కుటుంబాలలో (పోలీస్, హోమ్ గార్డ్, డిపిఓ మరియు అవుట్ సోర్సింగ్) ఒకటవ తరగతి నుండి పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ మరియు క్రీడా విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన 127 మంది విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులను వారి తల్లిదండ్రుల సమక్షంలో ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు కుటుంబాలకు చెందిన

తరువాయి 4లో..




## కందుకూరులో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న

# అన్నా క్యాంటీన్

### హర్షం వ్యక్తం చేస్తున్న పేదలు

**కందుకూరు పెన్ పవర్, జూలై 14**

ఆంధ్ర ప్రదేశ్ లో వచ్చే నెలలో అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం కాబట్టి ఆరోజు కొన్ని క్యాంటీన్లను పేదలకు అందుబాటులోకి తీసుకొచ్చే విషయాన్ని పరిశీలిస్తోంది. అయితే అధికారికంగా ప్రకటన మాత్రం రావాల్సి ఉంది.ఏపీ ప్రభుత్వం తొలి దశలో 183 క్యాంటీన్లు ప్రారంభించాలని టార్గెట్‌గా పెట్టుకుంది. ఈ మేరకు ఏర్పాట్లు చేపట్టారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన క్యాంటీన్ భవనాలను అన్ని సౌకర్యాలతో సిద్ధం చేసే పనిలో ఉన్నారు అధికారులు. దీనికి సంబంధించిన టెండర్లు పిలిచి పనులను

తరువాయి 4లో..

మూడవ పేజీ తరువాయి

## కందుకూరులో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న

# అన్నా క్యాంటీన్








వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. గతంలో ప్రారంభించిన 183 క్యాంటీన్లను రూ.20 కోట్లతో మరమ్మతులు చేస్తున్నారు. అలాగే క్యాంటీన్లలో ఐవోటీ డివైజ్‌ల ఏర్పాటు చేయడంతో పాటుగా సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ కోసం రూ.7 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. రాష్ట్రవ్యాప్తం గా 20 క్యాంటీన్లకు కొత్త భవనాల నిర్మాణం, పాత పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం మరో రూ.65 కోట్లను కూడా విడుదల చేశారు. కందుకూరు లో ముస్తాబైన అన్నా క్యాంటీన్జ... త్వరితగతిన సమస్యలను పరిష్కరించి ప్రారంభానికి అన్నా క్యాంటీన్ ముస్తాబయింది. 2016 మార్చి లో మొదటిసారిగా రాష్ట్రంలో అమరావతిలోని వెలగపూడిలో మొట్టమొదటి అన్న క్యాంటీన్ చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం మార్కెట్ సెంటర్లో అన్నా క్యాంటీన్ కందుకూరులో ప్రారంభించారు. అనంతరం 2019 ఎన్నికలలో వైసీపీ అధికారంలోకి రావడంతో అన్నా క్యాంటీన్లు మూతపడ్డాయి. కందుకూరులో అన్నా క్యాంటీన్ మూసి వేయడంతో ఆ భవనంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారు. తిరిగి 2024లో టిడిపి అధికారంలోకి రావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు ప్రారంభించి పేదలకు ఐదు రూపాయలకే అన్నం పెట్టాలని ఉద్దేశంతో త్వరలో అన్నా క్యాంటీన్లు మరల ప్రారంభం కానున్నాయి. ఈ దశలో కందుకూరులో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఇటీవల అన్నా క్యాంటీన్ ను సందర్శించి త్వరితగతిన పనులను పరిష్కరించి అన్నా క్యాంటీన్ ప్రారంభానికి కావలసిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అన్నా క్యాంటీన్ ముందు ఉన్న మురుగు కాలువ వలన దుర్వాసన వస్తున్నడంతో సమస్యలు వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పనులన్నీ పూర్తిచేసుకుని ప్రారంభానికి అన్నా కాంటీన్ సిద్ధంగా తయారయింది. దీంతో పేద ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నిజాంపట్నంలో పర్యాటక రంగం, ఆక్వా రంగం

# అభివృద్ధికి చర్యలు

90 ఎకరాలు ఇస్తే 100 ఎకరాలు బాపట్ల జిల్లాలో వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. బాపట్ల జిల్లాలో బీచ్ ల వద్ద మరణాలు పూర్తిగా అరికట్టేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇప్పటికే ఆయా తీర ప్రాంతాలలో పర్యటించి వారి పరిస్థితులను అధ్యయనం చేస్తున్నామన్నారు. మత్స్యకారుల స్థితిగతులను పరిశీలించామన్నారు. తుపాను వంటి పర్యావరణ విపత్తుల సమయంలో మత్స్యకార గ్రామాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించామన్నారు. మత్స్యకార గ్రామాలలో నివాసాలు, వారి జీవనశైలి, ఆ కుటుంబాల ఆరు సుభిక్షంగా జీవించే పరిస్థితులు కల్పించనున్నామన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే ముఖ్య ఉద్దేశంగా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. బాపట్ల జిల్లా తీర ప్రాంతం సరిహద్దులను పరిశీలించామని ఆయన వివరించారు. మత్స్యకారుల అనుభవాలను గుర్తించామని ఆయన తెలిపారు. ఆయన వెంట మత్స్యశాఖ జిల్లా అధికారి పి సురేష్, బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, మత్స్య శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.





## చేనేత సహకార సంఘాలకు

# పాలకవర్గ ఎన్నికలు నిర్వహించాలి

విడదీసి రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించాలని, చేనేత సహకార సంఘాలకు వివిధ రాయితీల రూపంలో ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలను చెల్లించి సహకార సంఘాలను ఆర్థికపరంగా ఆదుకోవాలని ఆయన కోరారు. చేతివృత్తులను పరిరక్షించేందుకు ఆదరణ పథకాన్ని పునర్ధరించి పూర్తి పరికరాలను ఆయా వృత్తిదారులకు అందించాలంటూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని బాలాజీ చెప్పారు. అదేవిధంగా 11 రకాల చేనేత వస్త్రాల రిజర్వేషన్ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేసి చేనేత ఉత్పత్తులకు ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించాలని, చేనేతలకు ప్రత్యేక బ్యాంకులను ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలను అందించి చేనేత కార్మికుల జీవన ఉపాధికి తోడ్పాటున అందించాలని, అర్హులైన చేనేత కార్మికులకు మూడు సెంట్లు స్థలం మంజూరు చేసి పక్కా గృహం,వర్క్ షెడ్ ను ప్రభుత్వం ఉచితంగా నిర్మించి ఇవ్వాలని, సిల్క్ రాయితీని రూ.2 వేల నుంచి రూ.3 వేలుకు పెంచి ఇవ్వాలని,చేనేతకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ నుఅందించాలని, నేతన్న నేస్తాన్ని రూ. 36 వేలకు పెంచి మగ్గం నేసే ప్రతి కార్మికునికి, ఉపవృత్తుల వారికి వర్తింప చేయాలన్నారు.తదితర సమస్యల పరిష్కారానికై సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించిందని బాలాజీ తెలిపారు.ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామ కోటేశ్వరరావు,జి.లక్ష్మీ, కె.వీర మోహనరావు, ఎఐటియుసి నాయకులు బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టమైన లక్ష్యాన్ని ఎంచుకోవాలి

ఎక్కువ మంది ఉత్తమ ఫలితాలు సాధించటం చాలా సంతోషంగా వుందన్నారు.విద్యార్థులు కష్టపడి చదువుకుని మంచి మార్కులు సాధించారని, భవిష్యత్తులో కూడా ఇంకా బాగా చదువుకొని ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఆకాంక్షించారు.విద్యార్థులు వారి చదువుల్లో క్రమ శిక్షణ, హేతుబద్ధత,









విశ్లేషణను అలవరుచుకోవాలని విద్యార్థులు వారి కిష్టమైన రంగాల్లో నిర్దిష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించుకొవాలని, చక్కని ప్రణాళికలు రూపొందించుకొని బంగారు భవిష్యత్తు వైపు బాటలు వేసుకోవాలని, ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ ఉంటుందని దానిని గుర్తించినట్లయితే ఏదైనా సాధించగలరు అన్నారు.పోలీసు విధులు చాలా కష్టంతో కూడుకున్నవని,కుటుంబంతో గడపడానికి చాలా తక్కువ సమయం ఉన్నప్పటికీ వారి పిల్లల చదువుల కోసం మంచి గైడెన్స్ ఇస్తూ అన్ని వసతులు సమకూరుస్తున్నారని తల్లిదండ్రులను అభినందించారు.కావున పిల్లలు బాగా చదువుకొని వారి తల్లిదండ్రులకు,జిల్లాకే కాక,దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.చదువు పరంగా ఏదైనా అవసరం వచ్చినపుడు తనను సంప్రదించవచ్చున్నారు.ముందుగా పర్సనాలిటీ డెవలప్మెంట్ నిపుణులు ఒంగోలుకు చెందిన వెల్ విషర్ శంకర్ విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు,ఆనందం, వ్యక్తిత్వ వికాసం,బాడీ లాంగ్వేజ్, మాట్లాడే తీరు,లక్ష్యం,కాన్సన్ట్రేషన్ మరియు పలు విషయాలు గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు,ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఏవో యం.సులోచన,ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డీసీఆర్బీ సీఐ బీమా నాయక్,పిసిఆర్ సీఐ వెంకటేశ్వరరావు,ఆర్ఐలు సీతారామి రెడ్డి,రమేష్ కృష్ణ,రమణ రెడ్డి, డీపీఓ సిబ్బంది,పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులు కు అసలు లేదు...

పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 14



పల్లంసరోజినీజీవన్ గత వైసిపి ప్రభుత్వం లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంతమందికి అమ్మ ఓడి అని చెప్పి తర్వాత ఇంట్లో ఒకరికే పరిమితం చేసి 15000 ఇస్తామని చెప్పి 13000 ఇస్తూ ప్రజలను మోసం చేసిన మీరు ఇంకా విధివిధానాలు రూపకల్పనలో ఉన్న అమ్మకు వందనంపై అసత్య నిందారోపణలు చేస్తూ సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారానికి తెర లేపుతున్న మీకు ప్రజలు ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పారు కూటమి ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఒక్క హామీ సాధ్యమైనంత త్వరలో అమలు చేస్తామని విధి విధానాలు రూపొందిస్తున్నామని మంత్రి రామానాయుడు తెలిపారని వైసిపి బులుగు పేటీఎం బ్యాచ్ ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలి లేకపోతే తగిన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని 11 కాస్త ఒకటికి పరిమితమయ్యే పరిస్థితులు తెచ్చుకోవద్దు అని టిడిపి బాపట్ల మహిళా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ తెలిపారు

# నెల రోజుల్లోనే పాలనలో ప్రజాప్రభుత్వం స్పష్టమైన ముద్ర

### చిలకలూరిపేట 13, 14వ వార్డుల తెదేపా శ్రేణులు, ప్రజలతో ప్రత్తిపాటి సమావేశం



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 14**

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం కొలువుదీరిన నెలరోజుల స్వల్ప వ్యవధిలోనే పాలనపై స్పష్టమైన ముద్ర వేయడం ఎంతో సంతోషం, సంతృప్తిని కలిగిస్తోందన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. పైగా వైకాపా ప్రభుత్వం ఓడిపోతే సంక్షేమం ఆగి పోతుందని అభాండాలు వేసిన వారెవరూ ప్రజలకు మళ్లీ ముఖం చూపించుకోలేని స్థాయిలో సీఎం చంద్రబాబు సంక్షేమశకాన్ని చూపిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. అదే స్ఫూర్తితో క్షేత్ర స్థాయిలో ప్రతిఒక్కరికీ ప్రచారం చేయాలని ప్రభుత్వం ప్రజలకు మధ్య పార్టీ కార్యకర్తలంతా సంధానకర్తలుగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఆదివారం చిలకలూరిపేట 13, 14వ వార్డులకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో ప్రత్తిపాటి పుల్లారావు సమావేశమయ్యారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో మమేకమై వారి సమస్యలు ఆలకించారు. పట్టణ సమస్యలతో పాటు వార్డుల్లో నెలకొన్న సమస్యలు, నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సుదీర్ఘంగా చర్చించారు. అన్నీ పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఇదే సమయంలో ప్రభుత్వ పథకాలు, అధికార పార్టీ ముఖ్యులపై విపక్ష వైకాపా చేస్తోన్న తప్పుడు ప్రచారాన్ని ఎప్పటికప్పుడు, ఎక్కడికక్కడ తిప్పి కొట్టాలన్నారు ప్రత్తిపాటి. మరీ ముఖ్యంగా తల్లికి వందనం పథకంపై వైకాపా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 2019 ఎన్నికలకు ముందు ఇదే జగన్ రెడ్డి, అతడి సతీమణి ఊరువాడా తిరిగి ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అమ్మఒడి ఇస్తామని నమ్మించి మోసం చేశారని గుర్తు చేశారు. వారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంట్లోఒక్కరికే అమ్మఒడి అనడంతో పాటు సవాలక్షకొర్రీలు పెట్టి లబ్దిదారుల సంఖ్య తగ్గించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఆ లోపాలన్నీ సరిచేసి, ఇచ్చే సాయం కూడా పెంచి తల్లికివందనం పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయాలని చూస్తున్నారని తెలిపారు ప్రత్తిపాటి. ఇది ఓర్వలేక కడుపుమంటతో వైకాపా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని క్రమపద్ధతిలో నిలబెడుతున్నారన్నారని తెలిపారు ప్రత్తిపాటి పుల్లారావు.

# కూటమి ప్రభుత్వంతో వ్యాపారవర్గాలకు స్వేచ్ఛా వాతావరణం

### శ్రీ వెంకటేశ్వర ఆర్యవైశ్య కల్యాణ మండపం నూతన కమిటీకి ప్రత్తిపాటి అభినందనలు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 14**

అయిదేళ్ల అరాచక వైకాపా పాలన పోయి ప్రజాప్రభుత్వం ఏర్పడడంతో రాష్ట్వ్యాప్తంగా వ్యాపార వర్గాలు స్వేచ్ఛగా వర్తక, వాణిజ్యాలు చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయన్నారు మాజీమంంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి. పై నుంచి కింది స్థాయి నేతల వరకు కప్పాలు కట్టి కట్టీ అలసిపోయిన వ్యాపారులు ఇప్పుడు ఎలాంటి భయాలు లేకుండా వ్యాపారాలు చేసుకుం టున్నారని, రానున్న రోజుల్లో రాష్ట్రంలోసానుకూల వాతావరణం, పెట్టుబడుల ఆకర్షణకు వాళ్లే రాయబారులుగా ఉంటారని ఆనందం వ్యక్తం చేశారు. గల్లీల్లోని చిల్లరవ్యాపారుల నుంచి పెద్దపెద్ద వ్యాపారవేత్తల వరకు తమకు స్వేచ్ఛలభించిందని, దాడులు, అవమానాలు లేకుండా గౌరవప్రద ంగా వారి పనులు వారు చేసుకోగలుగుతున్నట్లు చెబుతున్నారన్నారు. ఆదివారం చిలకలూరిపేట శ్రీ వెంకటేశ్వర ఆర్యవైశ్య కల్యాణ మండపం నూతన కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఆరవపల్లి సురేష్ కుమార్, కార్యదర్శి చేవూరు కృష్ణమూర్తి, కోశాధికారి రాజీవ్, సభ్యులు స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎంపికైన వారందరిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగానే ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్న ప్రత్తిపాటి కష్టపడి పనిచేసి వారి అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. ఆర్యవైశ్యులకు సమాజహితం కోసం పాటుపడతారనే పేరుందని, దానిని మరింత పెంచుకునేలా వారు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సమాజంలోని పేదలు, ఆపదలోఉన్న వారి కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించే ఆర్యవైశ్యులకు తన సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. స్థానికంగా ఆర్యవైశ్యులకు అన్ని విధాలా అండగా ఉంటానని, అందరి సహకారంతో ఆర్యవైశ్య కల్యాణ మండపాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి మంత్రివర్గ సభ్యులంతా సానుకూల దృక్పథంతో ప్రజాశ్రేయస్సుకోసం ఆలో చించే వారు కావడం వల్ల ఎవ్వరూ, ఏ విషయంలో భయపడాల్సిన పని లేదన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. స్థానికంగా ఎవరైనా ఇబ్బందిపెట్టాలని చూసినా తానున్నానే భరోసా ఉండాలన్నారు.

# విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షునిగా కొండప నాయుడు నియామకం



కందుకూరు పెన్ పవర్, జూలై 14

విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షునిగా ఉప్పుటూరి కొండప నాయుడును నియమించారు. ఇప్పటికే ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్, విశ్వ హిందూ పరిషత్ సంఘాలలో వివిధ హోదాలలో కొండప నాయుడు పనిచేసి ఉన్నారు. ప్రస్తుతం విశ్వహిందూ పరిషత్ లో యాక్టివ్ గా పని చేస్తున్నారు. దీంతో విశ్వహిందూ పరిషత్ పెద్దలు జిల్లా అధ్యక్షునిగా కొండప నాయుడుకు అవకాశం కల్పించారు. దీంతో విశ్వహిందూ పరి షత్ నాయకులు మిత్రులు కొండప నాయుడుకు అభినందనలు తెలిపారు.

# పొదిలిలో పేద కుటుంబానికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సాయం



పొదిలి, పెన్ పవర్ జూలై 14

పొదిలిలో ఒక పేద కుటుంబానికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సాయం అందించి ఆదుకుంది పట్టణంలోనే నేత పాలెం కు చెందిన నీలం చిన్న కోటయ్య ఆదివారం నాడు అకాల మరణం చెందారు ఈ విషయం తెలుసుకున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కోటయ్య ఇంటికి వెళ్లి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు అలాగే కోటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు అనంతరం పేద కుటుంబం కు చెందిన మృతుడు కోటయ్య అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు కే ఎల్లమందరెడ్డి, పొదిలి శాఖ అధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు, కార్యదర్శి బండి అశోక్, సంయుక్త కార్యదర్శి భూమా సుమంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మీడియా కో కన్వీనర్ వెలుగోలు కాశి రాజీనామా



పొదిలి, పెన్ పవర్ జూలై 14

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పొదిలి నగర పంచాయతీ వై ఎస్ ఆర్ సి పి సోషల్ మీడియా కో కన్వీనర్ వెలుగోలు కాశి విశ్వనాథ్ రాజీనామా చేశారు ఆదివారం నాడు ఆయన ఒక పత్రికా ప్రకటన ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు పార్టీ కోసం తాను ఎంతో కష్టపడ్డానని, అయినప్పటికీ తనకు పార్టీలో సరైన గుర్తింపు ఇవ్వలేదని కాశీ విశ్వనాథ్ చెప్పారు దీంతో మనస్థాపం చెంది తాను వైయస్సార్సీపీని వీడుతున్నానని ఆయన తెలిపారు త్వరలో తాను, తన బంధు వర్గంతో పాటు వేరే పార్టీలో చేరనున్నామని కాశీ విశ్వనాథ్ వెల్లడించారు.

# అన్నా క్యాంటీన్‌కు ఎస్సై రూ 50 వేలు విరాళం..

### ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావుకు నగదు అందజేస్తున్న ఎస్ఐ బాబురావు..



స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,14

ఒంగోలు నగరానికి చెందిన సబ్ ఇన్స్పెక్టర్ బాబురావు అన్నా క్యాంటీన్ నిర్వహణకు రూ.50వేల విరాళాన్ని అందజేసారు.ఆదివారం ఒంగోలు శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు ను కలిసి నగదు రూపంలో అందించారు.ఈ సందర్భంగా దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకు నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ నిర్వహణకు సాయం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సై బాబురావు మాట్లాడుతూ ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ద్వారా పేద ప్రజలకు ఐదు రూపాయలకే భోజనాన్ని అందించే మహోన్నత సేవా కార్యక్రమంలో తన వంతు సాయం అందించే అవకాశం రావడం చాలా సంతృప్తిని కలిగించిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# జీపీయస్ పై జీ. వో వెంటనే రద్దు చేయాలి



భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 14

జీ పీ యస్ ను అమలు పరుస్తూ జారీచేసిన గెజిట్ నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలని ఈనెల 16న జరిగే క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని జిల్లా అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ అన్నారు.ఆదివారం భట్టిప్రోలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం లో ఉద్యోగులు వ్యతిరేకించిన జీపీయ స్ ను తెచ్చారని, కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన నేపథ్యంలో దీనిపై నిర్ణయం తీసుకోవాలని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన వెంటనే ఉద్యోగుల జిపిఎస్సిపిఎస్ కంటే ఆమోదయోగ్యమైన ఓపిఎస్ అమలు చేయడానికి ఒక యాడాదిలో కమిటీ వేసి నిర్ణయం తీసుకుంటామని జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పడం జరిగిందని,అయితే ఈ నెల 12వ తేదీన జిపిఎస్ ను అమలు చేస్తూ ఆర్థిక శాఖ నుండి ఆదేశాలు జారీ చేయడంతో రాష్ట్రంలోని సిపిఎస్ ఉద్యోగుల ఆందోళన చెందడం జరుగుతుందన్నారు.కావున వెంటనే జీవో ను రద్దుచేసి ఓపిఎస్ చేసుకునేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా మురళీమోహన్ కోరారు.అదేవిధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం ఎంతో కృషి చేస్తున్నారని అదే తరహాలో ఉద్యోగుల సమస్యల పట్ల కూడా సానుకూలంగా స్పందించాలని ఆశతో ఎదురు చూస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# నియోజకవర్గంలోని సాగునీటి సమస్యలు పరిష్కరించండి

### సోమశిల నుంచి రాళ్లపాడు ప్రాజెక్టుకు రావాల్సిన 1.5 టిఎంసి నీరు విడుదలకు అడ్డంకులు లేకుండా చూడండి

### జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి వినతి..

















కందుకూరు పెన్ పవర్, జూలై 14

నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలంలోని సోమశిల జలాశయాన్ని రాష్ట్రమంత్రులు నిమ్మల రామానాయుడు, పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లాలోని శాసన సభ్యులు కలెక్టర్ ఓ.ఆనంద్ ఇతర అధికారులతో కలిసి కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావు నియోజకవర్గంలోని పలు సాగునీటి సమస్యలను మంత్రి దృష్టి కి తీసుకెళ్లారు.సోమశిల ప్రాజెక్టు నుంచి రాళ్లపాడు రిజర్వాయర్ కు ప్రతి సంవత్సరం 1.5 టిఎంసిల నీరు అందించాలన్న నిబంధనలున్నాయి. కానీ గత వైసీపీ ప్రభుత్వంలో నీరు విడుదల జరగలేదు. నిబంధనల ప్రకారం నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా సోమశిల నుంచి రాళ్ళపాడు కు నీరు సరఫరా అయ్యే ఉత్తర కాలువలో జంగిల్ క్లియరెన్స్ చేసి, కాలువలో పూడికలు తీసి పటిష్టపరచాలని కోరారు. రాళ్లపాడు ఎడమ కాలువ పనులు పెండింగ్లో ఉన్నాయని, గత వైసిపి ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 27 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించినా ఒక్క పైసా కూడా విడుదల కాలేదని, త్వరగతిన నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేసే విధంగా అధికారులకు తెలియజేయాలని కోరారు.నియోజకవర్గంలోని మైనర్ ఇరిగేషన్ చెరువుల లో పూడికలు, పంట కాలువల్లో పూడికలు, చెట్లు తొలగింపునకు చర్యలు తీసుకుని కాలువల్లో నీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పై సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు తెలియజేశారు.

# జన చైతన్యమే జనసేన ఆశయం

### పార్టీ సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకువెళ్లాలి

### పవన్‌కళ్యాణ్ ఆశయాల సాధనకు సైనికుల్లా పనిచేయాలి

### జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 14

జనచైతన్యమే జనసేన ఆశయమని , జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మహాయజ్ఞంలా కొనసాగనుందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ జనిసిన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని ఈ నెల 18 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించాలని పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ అదేశించారని వెల్లడించారు. జనసిన పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర కూడా పార్టీ నాయకులు, శ్రేణులకు ఇందుకు సంబంధించి విధివిధానాలను ప్రకటించారని పేర్కొన్నారు.

**పవన్‌కళ్యాణ్ ఆశయాల సాధనకు సైనికుల్లా పనిచేయాలి**

జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల సాదనకు సైనికునిలా కార్యకర్తలు పనిచేయాలని బాలాజి పిలుపునిచ్చారు. దగా పడ్డ పేదల పక్షాన నిలిచి వారి సమస్యలపై సాగించిన పోరుకు ఫలితంగానే జనసేన పార్టీని ప్రజలు ఆదరించారని, అపూర్వవిజయం అందించారని వెల్లడించారు. అట్టడుగు అభాగ్యులైన ప్రజలకు కల్లబొల్లి కథలు చెప్పి మోసగించే నేతలకు ప్రజలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకువెళ్లాలని, పార్టీ సభ్యత్వం రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులోనూ జరగాలని అధినేతలు సూచించారని వెల్లడించారు. పార్టీ



సిద్ధాంతాలతో పాటు సగటు మనుషలను పార్టీకి దగ్గర చేయడానికి ఈ సభ్యత్వ నమోదు దోహదపడుతుందన్నారు. జనసేన పార్టీని బలంగా ముందుకు తీసుకువెళ్లేందుకు, అత్యధిక సంఖ్యలో సభ్వత్వాలు చేర్పించేందుకు ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ నెల 18 నుంచి 28 వరకు జరిగే జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు మహా యజ్ఞంగా కొనసాగటానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.

# పేదల కడుపు నింపుతున్న శివం ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం..

### ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ -పాల్గొన్న పారిశ్రామికత మండవ మురళీకృష్ణ..





స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,14

అనాథలకు యాచకులకు ప్రతినిత్యం ప్రతిరోజు గత రెండు సంవత్సరాల నుంచి 300 మందికి అన్నం పెట్టి కడుపు నింపుతున్న శివం నిత్య అన్నదాన క్షేత్రం నిర్వాహకులు గొల్లపూడి శ్రీహరి అభినందనీయుడని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఆదివారం ఒంగోలు సంతపేటలోని శివం నిత్య అన్నదాన క్షేత్రం ప్రారంభించి మూడో సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ కేక్ కట్ చేసి అన్నదానం ప్రారంభించారు.ఈ సందర్భంగా శివం శరణాలయంలో వృద్ధులకు దుప్పట్లు,పండ్లు పంపిణీ చేశారు.దామచర్ల జనార్ధన మాట్లాడుతూ శివం శరణాలయం లోని వృద్ధులకు ఆశ్రయం కల్పించి మూడు పూటలా భోజనం పెట్టి వాళ్ల బాగోగులు చూస్తూ ఒంగోలు నగరంలో శివం నిత్య అన్నదాన వాహనం ద్వారా అనాథలకు యాచకులకు పేదలకు ప్రతిరోజు 300 మందికి అన్నం పెట్టి కడుపు నింపడం మానవత్వంతో కూడిన గొప్ప సేవా కార్యక్రమం అని అన్నారు.ఈ శివం శరణాలయానికి ప్రభుత్వం తరఫున సొంత స్థలము ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ శివ ఫౌండేషన్ ద్వారా పేదలకు అన్నదానంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న ఈ శరణాలయంకు మా వంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ధనవంతులు దాతృతంతో మీ కుటుంబాలలో పుట్టినరోజులు పెళ్లిరోజులు ముఖ్యమైన రోజుల్లో శివ శరణాలయంలో జరుపుకుని పేదలకు ఆర్థికంగా అండగా ఉండాలని తెలిపారు.మండవ లావణ్య మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్నగా అని రెండు సంవత్సరాలు పైగా ప్రతిరోజు క్రమం తప్పకుండా పేదలకు అన్నం పెట్ట కడుపు నింపుడం గొప్ప సేవా కార్యక్రమాన్ని తెలిపారు.ఈ సందర్భంగా శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి దామచర్ల జనార్ధన్ కు గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, మండవ సుబ్బారావు,కోసూరి శ్రీదేవి వడ్డెంపూడి సుజాత,చిక్కాల కిరణ్ కుమార్,డి శ్రీనివాస్, భాస్కర్ రావు, జెమినీ శ్రీనివాస్,దివ్య తదితరులు పాల్గొన్నారు.

# పైలాదాసు క్షమాపణ చెప్పడం బ్రాహ్మణుల విజయం

కందుకూరు పెన్ పవర్, జూలై 14

గత కొంతకాలంగా బ్రాహ్మణ సమాజకవర్గ మనో భావాలను దెబ్బతీసే విధంగా సోషల్ మీడియా వేదికగా బహిరంగంగా తీవ్ర వ్యాఖ్యలను చేసిన పైలాదాసు క్షమాపణలు చెప్పటం బ్రాహ్మణ జాతి సాధించిన విజయం అని కందుకూరు లో సమావేశమైన బ్రాహ్మణ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. పార్వతీపురం పోలీసు స్టేషనులో కౌన్సిలింగ్ ఇచ్చి పోలీసులు పైలాదాసు చేత బ్రాహ్మణ జాతికి క్షమాపణలు చెప్పించారు.రెండు తెలుగు రాష్ట్రాల బ్రాహ్మణ సోదరులు పలుబ్రాహ్మణ సంఘాలు దాసు వ్యాఖ్యలను ఖండిస్తూ పలు చోట్ల నిరసనలు వ్యక్తం చేసి పోలీస్ స్టేషన్లులో ఫిర్యాదులు చేసి ఉన్నతాధికారులకు మెమొరాండం లు సమర్పించారు.అర్చకులు విధులనుబహిష్కరించాలని కూడా పిలుపునిచ్చారు. పరిస్తితి చేయి దాటుతుండడంతో పోలీసు అధికారులు జోక్యం చేసుకొని ఇంతకాలం చంచల బుద్ధితో ప్రేలాపానలు చేసిన పైలాదాసుకు కౌన్సిలింగ్ ఇచ్చి క్షామాపణలు చెప్పించారు. గత ప్రభుత్వ హయాంలో కూడా దాసు ఇలానే ప్రవర్తించాడని ఎన్ని ఫిర్యాదులు చేసినా అప్పటి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోక పోవడం వల్ల పరిస్తితి ఇంత దూరం వచ్చిందని పలువురు సమాజక వర్గపెద్దలు వ్యాఖ్యనించారు. సమస్య తీవ్రతరం కాకుండా చర్యలు చేపట్టిన పోలీసు అధికారులకు తక్షణ చర్యలకు సహకరించిన ప్రభుత్వానికి అర్చక పురోహిత బ్రాహ్మణ సంఘజిల్లానాయకులు ధన్యవాదములు తెలియ చేశారు.నెల్లూరుజిల్లా బ్రాహ్మణ సంఘ కార్యవర్గ సభ్యులు మంచిరాజు మురళీ మోహన్, కాకర్ల రాజగోపాల్, అర్చకసంఘ జిల్లా పెద్దలు నారాయణం రాధాకృష్ణమా చార్యులు, దేవరపాలెం సురేష్, పురోహిత సంఘ నాయకులు వాకాణి శ్రీనివాస్, వేణుగోపాల్,వైఖానస ఆగమ పండితులు గంజాం సంపత్ కుమార్, తదితరులు,ధన్యవాదములు తెలియచేశారు.

# పాదయాత్రకు టిడిపి నేత షాలెంరాజు సంఘీభావం

వేమూరు(భట్టిప్రోలు) పెన్ పవర్ జూన్ 14

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ మహాకూటమి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని 60 మందితో కొల్లూరు నుంచి తిరుమలకు మహా పాదయాత్ర చేపట్టిన టిడిపి నాయకుడు డాక్టర్ కనకాల మధుసూదన ప్రసాదు పాదయాత్రకు టిడిపి నేత గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ ఖైతేపల్లి షాలెం రాజు సంఘీభావం తెలియజేశారు. తిరుపతిలో కలిసి పాదయాత్ర విజయవంతంగా సాగిన సందర్భంగా పుష్పగుఛం ఇచ్చి అభినందించారు. కూటమి విజయానికి పార్టీ శ్రేణులు చేసిన కృషితో పాటు దేవుని సంకల్పం కూడా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్ ఆధ్వర్యంలో 14 రోజులు పాటు మహా పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమని, పార్టీ కోసం శ్రమించిన తమకు రాబోయే రోజుల్లో పార్టీ తగిన ప్రాధాన్యత ఇచ్చి గుర్తిస్తుందని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పాదయాత్రకులను షాలెం రాజు అభినందించారు. ఆయనతో పాటు చంగయ్య,నూతక్కి అనిల్,గ్రేస్ ఫౌండేషన్ ప్రతినిధులున్నారు.



# మొహరం సరిగేసుల తేదీలలో మార్పులు

## సోమవారం నుంచి ప్రారంభం కానున్న సరిగేసులు -మొహరం వేడుకలకు వెంటాడుతున్న వరుని గండం

## ఆందోళనలో ముజావర్లు, భక్తులు -హిందువుల పర్వదినాన్ని పురస్కరించుకొని ఒకరోజు ఆల స్యంగా ముగియనున్న మొహరం వేడుకలు





**కొమరోలు పెన్ పవర్ జూలై 14**

కొమరోలు మండలంలో మొహరం పర్వదిన సరిగేసుల తేదీలలో మార్పులు చేసినట్లుగా ముజావర్లు తెలిపారు. మొహరం నెల వంక చూసిన తర్వాత మండలంలోని పలు గ్రామాలలో గల పీర్ల చావిడీలలో పీర్లను ప్రతిష్టించారు .ఆ మేరకు గత నాలుగు రోజులుగా పీర్ల చావిడి లలో తప్పేట్లు మేళ తాళాలతో నిత్యం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాగా సరిగేసుల నిర్వహణ తేదీలలో మార్పులు చేసినట్లు ముజావార్లు చెప్పారు. ఈనెల 15వ తేదీ సోమవారం చిన్న సరిగేసు, 16వ తేదీ పగలు సరిగేసు, 17వ తేదీ పెద్ద సరిగేసు నిర్వహించి, 18వ తేదీన పీర్లను స్నానానికి కార్యక్రమం షహదత్ పర్వదినాన్ని నిర్వహించనున్నట్లుగా ముజావాళ్ళు తెలిపారు. వాస్తవంగా మొహరం పర్వదిన వేడుకలు 17వ తేదీతో ముగించవలసి ఉన్నాయి. అయితే 17వ తేదీ హిందువులకు తొలి ఏకాదశి పర్వదినమైనందువల్ల ఆరోజు హిందువులు మాంసాహారాన్ని స్వీకరించరు. హిందువుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని పండుగ ముగింపు రోజైనా షహదత్ వేడుకలను 18వ తేదీకి వాయిదా వేసామని కొమరోలు లోని పెద్ద పీర్ల చావిడి ముజావర్లు, షేక్ మొహమ్మద్ ఖాసిం, ఇస్మాయిల్, తదితరులు తెలిపారు. 17వ తేదీ రాత్రి పెద్ద సరిగేసు ను పురస్కరించుకొని పీర్ల చావిడిల వద్ద గల అగ్నిగుండాలను భారీ ఎత్తున ఏర్పాటు చేసేందుకు అడవి నుంచి కలప మొద్దులను సేకరించేందుకు ఏర్పాటు చేస్తున్నారు .అంతేకాక ఆ రోజు రాత్రి ప్రత్యేక ఫాతెహా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. తెల్లవారుజామున పీర్లను అలంకరించి మేళ తాళాలు భాజ భజంత్రీలు కనక తప్పెట్లతో పురవీధులలో ఊరేగిస్తారు. మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు ఊరేగింపు సాగుతుంది .అనంతరం పీర్లను పీర్ల చావిడిలకు తరలిస్తారు. ముగింపు రోజున సాయంత్రం 5 గంటల నుంచి పీర్లను స్నానానికి తరలించే కార్యక్రమాలు చేపట్టనున్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే షహదత్ వేడుకలను తిలకించేందుకు కుల మతాలకు అతీతంగా వేలాది మంది ప్రజలు పీర్ల వద్దకు చేరుకునేవారు. ఈ ఏడాది కూడా భారీ సంఖ్యలో భక్తులు తరలి వస్తారని అంచనాలతో కొమరోలు లోని రెండు పీర్ల చావిడీల ముజావర్లు అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే కొమరోలు తోపాటు అన్ని గ్రామాలలోని పీర్ల చావిడీలను, ప్రాంగణాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. అయితే గత రెండు రోజులుగా చెదురు మదురుగా వర్షాలు కురుస్తున్నాయి. రాబోవు మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ ప్రకటనతో మొహరం వేడుకలకు అవరోధం ఏర్పడుతుందని అటు ముజావర్లు ,ఇటు భక్తులు ఆందోళన చెందుతున్నారు. మొహరం వేడుకలను తిలకించేందుకు దూర ప్రాంతాలలో ఉన్న స్థానికులు , బంధుమిత్రులు తమ స్వగ్రామాలకు చేరుకుంటున్నారు. దీనితో గ్రామ గ్రామాన మొహరం వేడుకల సందడి ఇంటింటా ఏర్పడుతున్నది. వరుణుడు కరుణించి మొహరం వేడుకలు సజావుగా, ఆనందోత్సవాలతో జరగాలని భక్తులు ముజావర్లు కోరుకుంటున్నారు.

## ప్రజల్లో విశ్వాసం కోల్పోతున్న బిజెపి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ సైదా



**పొదిలి, పెన్ పవర్ జూలై 14**

దేశ ప్రజల్లో భారతీయ జనతా పార్టీ రోజురోజుకు విశ్వాసం కోల్పోతుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ సైదా చెప్పారు ఆదివారం నాడు ఆయన పొదిలిలో మాట్లాడుతూ నరేంద్ర మోడీ, అమిత్ షాల నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ ప్రజల్లో తన ప్రతిష్టతను కోల్పోతుందన్నారు ఇటీవల జరిగిన ఉప ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని సైదా వ్యాఖ్యానించారు 13 ఉపస్థానాలకు ఎన్నికలు జరిగితే, కేవలం రెండు పార్లమెంటు స్థానాలను మాత్రమే బిజెపి దక్కించుకుందని సైదా చెప్పారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ల నిజస్వరూపాన్ని ప్రజలు తెలుసుకుంటున్నారనేందుకు ఉప ఎన్నికల ఫలితాలే నిలువెత్తు నిదర్శనంగా సైదా చెప్పారు రాహుల్ గాంధీ నేతృత్వంలోని ఇండియా కూటమి ప్రజల్లో బలపడుతోందని సైదా అన్నారు జాతీయ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేణుగోపాల్ ఫోన్ పై నిఘా ఉంచడం నరేంద్ర మోడీ నేతృత్వంలోనే భారతీయ జనతా పార్టీ కుటిల నీతిని బయట పెడుతుందంటూ సైదా విమర్శలు గుప్పించారు ఇప్పటికైనా నరేంద్ర మోడీ, అమిత్ షాలు ఇటువంటి అనైతక పనులకు స్వస్తి పలికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా వారి మెప్పు పొందాలని సైదా హితువు పలికారు.

## వైభవంగా మహానివేదన, గోపూజ






**పెన్ పవర్ సి,ఎస్,పురం (పామూరు) జూలై 14**

మండలంలోని మిట్ట పాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం మహానివేదన, గోపూజ, అభిషేకోత్సవం అర్చకులు మంకాల సత్యనారాయణ, శివప్రసాద్ శర్మలు వేద మంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో భాగంగా గోపూజ నిర్వహించారు. నారాయణస్వామి మూలవిగ్రహ మూర్తికి, శ్రీదేవి, భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్స వమూర్తులకు అభిషేకం, ప్రత్యేకపూజలు నిర్వహిం చారు. అనంతరం భజంత్రీల మేళతాళాల నడుమ ఆలయం చుట్టూ నైవేద్యంతో ప్రదక్షిణలు చేసి పొం గలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకోగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యం లో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, కొమ్మినేని వెంకట్రావు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి బాల వీరాంజనేయ స్వామిని కలసిన డాక్టర్ గీత

**పొదిలి, పెన్ పవర్ జూలై 14**

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామిని ఆదివారం నాడు పొదిలి మాజీ సర్పంచ్, మాజీ రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు మరిపూడి మండలం లోని వేమవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంకమ్మ దేవాలయానికి మంత్రి బాల వీరాంజనేయ స్వామి, తెలుగుదేశం నాయకులు దామచర్ల సత్య విచ్చేసి అమ్మవారి నీ దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణ గీత, న్యాయవాది స్వర్ణ వెంకటేశ్వర్లు దంపతులు మంత్రి బాల వీరాంజనేయ స్వామి, దామచర్ల సత్యను కలుసుకొని శాలువా, పూలదండలతో సత్కరించారు ఈ సందర్భంగా మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ స్వర్ణ గీత వివరాలను అడిగి తెలుసుకున్నారు.



## జిపిఎస్ గజిట్ వెంటనే రద్దు చేయాలి -జ బి.టి.ఎ.

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,14**



బహుజన టీచర్స్ అసోసియేషన్ ఒంగోలు జోనల్ సమావేశం ఆదివారం ఒంగోలులోని స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్రె వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిపిఎస్ అమలకు ఇచ్చిన గజిట్ నోటిఫికేషన్ను వెంటనే రద్దు చేయాలని ఎన్నికలలో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని జిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 117 ను వెంటనే రద్దు చేయాలని తద్వారా ప్రాథమిక పాఠశాలలను పరిరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మద్దిరాల శరత్ చంద్రబాబు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన డి ఎ మరియు సరెండర్ లీవ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పారాబత్తెన జాలరామయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కర్ర దేవా సహాయం, జిల్లా ప్రచార కార్యదర్శి పల్లె కృష్ణమూర్తి, జిల్లా నాయకులు చెక్క వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో కొత్తపట్నం మండల నూతన కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా కే జోసెఫ్, గౌరవ సలహాదారులుగా చిటితోటి రామకృష్ణారావు,అధ్యక్షులుగా నన్నేసాని భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా కొప్పోలు కిషోర్ కుమార్,ట్రెజరర్గా చెక్కకోటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులుగా అల్లరి విజయ్ , కార్యనిర్వాహక అధ్యక్షులుగా షేక్ ఫయాజ్, ఉపాధ్యక్షులు గా వెలిచెర్ల రాజేష్, కార్యదర్శులుగా మిడసల కళ్యాణి, దాసరి శిరీష గిరి, జిల్లా కౌన్సిలర్లుగా యాదల రూతమ్మ, జి.నగేష్, మహిళా కార్యదర్శులుగా దార్ల దానమ్మ, తెలగతోటి సంధ్యారాణి, మన్నం వసుంధర, కొల్లం వినోలియా, కొత్తపల్లి శారద సునీత లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో హనుమత్ హోమం..





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,14**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కొలువైన శ్రీగిరి క్షేత్ర పాలకుడు శ్రీ అభయాంజనేయ స్వామి వారి 54 వ ఆగమన ఆరాధనోత్సవాలలో భాగంగా ఆదివారం అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో హనుమత్ హోమం పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. విష్ణు సహస్ర నామ పారాయణలో పలువురు భక్తులు పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి,కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి కార్యక్రమాలను పర్యవేక్షించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**15 న జరిగే కార్యక్రమాలు:** అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధన ఉత్సవాలలో భాగంగా ఈ నెల 15 వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు ప్రముఖ హనుమదుపాసకులు డాక్టర్ పరాంకుశం కేశవాచార్యులచే సుందరకాండ పారాయణ కార్యక్రమం జరుగుతుందని శ్రీగిరి ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## ప్రత్తిపాటి ఆదేశాలతో కదలిన మున్సిపల్ అధికారులు...

### వర్షంలో సైతం ముమ్మరంగా పారిశుద్ధ్య పనుల నిర్వహణ..






**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 14:**

మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పౌర సేవల పట్ల అప్రమత్తంగా ఉండలని మున్సిపల్ అధికారులను అదేశించటం తో పట్టణంలో పారిశుధ్యం, మంచినీటి సరఫరా పై మున్సిపల్ అధికారులు దృష్టి సారించారు దాంట్లో భాగంగానే రెండు రోజులుగా కురుస్తున్న వర్షంలో సైతం ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారు. గత పాలకుల నిర్వాకంతో ఆహ్లాదకర వాతావరణంలో ఉండేల్ల పెదనందిపాడు రోడ్డులోని శ్మశాన వాటిక పరిసర ప్రాంతాలు మిని డంపింగ్ యార్డుగా మారటంతో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పట్టణంలో పారిశుధ్య పనుల నిర్వహణ తో పాటుగా శ్మశాన వాటిక పరిసర ప్రాంతాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండలని కమిషనర్ కు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆదివారం నాడు శ్మశాన వాటిక పరిసర ప్రాంతాలలో జరుగుతున్నా పనులను శానిటరీ ఇన్స్పెక్టర్ రమణారావు పరిశీలించారు.

## రాష్ట్ర ప్రజలకు మాయ మాటలు

# చెబుతున్న టిడిపి ప్రభుత్వం-అశోక్ బాబు

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 14**



ఉచిత ఇసుక అంటూ ప్రజలకు మాయమాటలు చెప్పి గతంలో కంటే అధిక రేటుకు ఇసుకను సరఫరా చేస్తూ ప్రజలను టిడిపి ప్రభుత్వం దగా చేస్తుందని అశోక్ బాబు అన్నారు. ఆదివారం భట్టిప్రోలు లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను ధిక్కరించి నేడు అధికారాన్ని అడ్డు పెట్టుకుని టిడిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి పై కక్ష సాధింపు చర్యలు తీసుకుని,లేనిపోని అక్రమ కేసులు బనాయించడం నీచమైన చర్యని అశోక్ బాబు అన్నారు. వేమూరు నియోజకవర్గానికి శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అయితే, నియోజకవర్గంలో మాత్రం ప్రతి మండలానికి ఒక ఎమ్మెల్యేగా కొందరు వ్యవహరిస్తున్నారని ముఖ్యంగా కొల్లూరు మండలానికి ఇద్దరు ఎమ్మెల్యేలు పెత్తనం చెలాయిస్తున్నారని అది ఆనందబాబు గమనించుకోవాలని అశోక్ బాబు అన్నారు. ఒక ఎస్సీ శాసనసభ్యులుగా నియోజకవర్గానికి ప్రతి పేదవాడికి మంచి చేసే విధంగా కులమతాలకు అతీతంగా ఆనందబాబు కృషి చేస్తారని,చేయాలని ప్రతి పేదవాడికి పథకాలు అందేలా చూడాలని అశోక్ బాబు కోరారు. సమావేశంలో భట్టిప్రోలు ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిలాల్ నగర్ ముస్లిం కమ్యూనిటీ హాలు నూతన కమిటీ ఎన్నిక..



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,14**

బిలాల్ నగర్ ముస్లిం కమ్యూనిటీ హాలు నిర్వహణ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం స్థానిక బిలాల్ నగర్ ముస్లిం కమ్యూనిటీ హాలులో తెదేపా సీనియర్ ముస్లిం నాయకులు హనీఫ్ ఖాన్,కఫిల్ బాషాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. 2014 లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు బిలాల్ నగర్ లో ఉన్న కమ్యూనిటీ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మించి దాన్ని ముస్లింల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దారని తెదేపా సీనియర్ ముస్లిం నాయకులు హనీఫ్ ఖాన్, కఫిల్ బాషా లు అన్నారు. ఒక మోస్తారు వివాహ, ఇతర వేడుకలకు అందుబాటులో ఉంచడం తోపాటు దానికి వివిధ సేవా కార్యక్రమాలకు ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. మొదటి అంతస్తు నిర్మాణంతో ఇతర మౌలికసదుపాయల కల్పన కోసం ఆదివారం నూతన కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగిందన్నారు. కొత్తగా ఏర్పడ్డ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కమిటీ కార్యవర్గం అధ్యక్షులుగా షేక్ గౌస్ బాషా, కార్యదర్శిగా సయ్యద్ రవూఫ్, కోశాధికారిగా షేక్ ఇమ్రాన్, ఉపాధ్యక్షులుగా షేక్ అల్లాబక్షు,కార్య నిర్వాహక కార్యదర్శి, సహాయ కార్యదర్శులను, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

## గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుములను మర్యాద పూర్వకంగా కలిసిన మైనార్టీ సోదరులు



**పెన్ పవర్ గిద్దలూరు జులై 14**

గిద్దలూరు లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని పట్టణంలోని మజీద్ లకు చెందిన జమాయత్ లు ' ముస్లిం పెద్దలు మర్యాద పూర్వకంగా కలిస ఎన్డీయే ప్రభుత్వం ప్రకటించిన దుల్హన్ పథకం ' మైనార్టీల సంక్షేమం కోసం ప్రకటించిన పథకాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పూలమాల శాలువాల తో సన్మానించి ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మైనార్టీ సోదరులు పాల్గోన్నారు.

## గురు పౌర్ణమి వేడుకలకు గునుపూడికి ఆహ్వానం పలికిన కమిటీ సభ్యులు





**పొదిలి, పెన్ పవర్ జూలై 14**

పొదిలి పట్టణంలోని శిరిడి సాయిబాబా దేవాలయాల్లో జరుగునున్న గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొనాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ కుటుంబ సభ్యులను సాయిబాబా ఆలయాల కమిటీ సభ్యులు ఆహ్వానించారు ఆదివారం నాడు పొదిలిలోని గునుపూడి భాస్కర్ స్వగృహానికి వెళ్లిన సాయిబాబా ఆలయాల కమిటీ సభ్యులు ఈ మేరకు ఆహ్వాన పత్రాన్ని గునుపూడి భాస్కర్ కు అందజేశారు అలాగే సాయిబాబా ఆలయాల అభివృద్ధికి సహకరించాల్సిందిగా కమిటీ సభ్యులు గునుపూడి భాస్కర్ ని కోరారు అందుకు సానుకూలంగా స్పందించిన భాస్కర్ మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సహకారంతో సాయిబాబా ఆలయాల అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో షిరిడి సాయిబాబా మందిరాల ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**పొన్నలూరు పెన్ పవర్ జులై 14**




ప్రకాశం జిల్లాలో కొండపి నియోజకవర్గంలో జనసేన పార్టీ నుండి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం కోసం 50 మంది వాలంటీర్లను ఎంపిక చేస్తున్నాము అని కొండపి నియోజకవర్గం ఇంచార్జి కనపర్తి మనోజ్ కుమార్ అన్నారు. ఒక్కో క్రియాశీలక వాలంటీరు ఎక్కువ సంఖ్యలో కార్యకర్తలను ప్రభావితం చేస్తూ వారిని క్రియాశీలక సభ్యులుగా చేర్పించే వారై ఉండాలి అని, అన్ని కులాల నుండి వీరమహిళలు, యువతకు తగిన ప్రాధాన్యత ఇస్తూ వాలంటీర్ల ఎంపిక ఉంటుందనీ, క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం యొక్క అప్లికేషన్ లింకును ఎంపిక చేసిన 50 మంది క్రియా వాలంటీర్లుగా నియమించిన వారికి మాత్రమే కేంద్ర కార్యాలయం నుండి పంపడం జరుగుతుందని, సభ్యత్వం పునరుద్ధరణ చేసుకున్న వారికి అలాగే కొత్తగా సభ్యత్వం తీసుకున్న వారికి ఆగస్టు 1వ తేదీ 2024 నుండి ఇన్సూరెన్స్ అమల్లో ఉంటుందని 50 మంది సభ్యులతో కూడిన ఈ క్రియాశీలక వాలంటీర్ల తుది జాబితాను 16-07-2024 నాటికి పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించాల్సి ఉంటుంది, పది రోజులపాటు క్రియాశీలక సభ్యత కార్యక్రమం జరుగుతుంది, జులై 28 నా ఈ కార్యక్రమం ముగుస్తుంది. ఎవరైతే పార్టీ కోసం కష్టపడుతూ పార్టీ సిద్ధాంతాలను విధివిధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తారో వారికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ రాబోవు స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశాలు కల్పించడం జరుగుతుంది అని కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు.